మదినిండా దేశభక్తి

వాడవాడలా ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవం


బాపూ మ్యూజియంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే మల్లాది విష్ణు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): మదినిండా దేశభక్తి ఉప్పొంగింది. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం వాడవాడలా జాతీయ జెండాలను ఎగురవేశారు. ఎంజీ రోడ్డులోని బాపూ మ్యూజియంలో పురావస్తు, ప్రదర్శనశాలల శాఖ కమిషనర్ జి. వాణీ మోహన్‌తో కలిసి ఎమ్మెల్యే మల్లాది విష్ణు జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డెప్యూటీ డైరెక్టర్లు సుబ్బారెడ్డి, సురేష్, అసిస్టెంట్ డైరెక్టర్లు నరసింహనాయుడు, వెంకట్రావు, ఇసాక్, జరీనా, నాయకులు వెన్నం రత్నారావు, చల్లా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

■ బందరు లాకుల సమీపంలోని స్వాతంత్య్ర సమరయోధుల భవనంలో సర్వోదయ ట్రస్ట్ ఆధ్వర్యాన జాతీయ పతాకాన్ని తానా పూర్వ అధ్యక్షుడు తోటకూర ప్రసాద్ ఎగరవేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు జీవీ మోహన్ ప్రసాద్ అధ్యక్షతన సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ చైర్మన్ నాగులపల్లి భాస్కరరావు రచించిన 'పిల్లలు పిడుగులు, సిసింద్రీ లేనా? గ్రామాల్లో పిల్లలు భావి పౌరులుగా అవ్వాలిగా' పుస్తకాన్ని తోటకూర ప్రసాద్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ డెప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్, గ్రంథాలయ సంఘం కార్యదర్శి రావి శారద, ఎంబీవీకే కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ, ట్రస్ట్ కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు, విద్యావేత్త ఎంసీ దాస్, జీవీ పూర్ణ చంద్, మలినేని నారాయణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

■ ఎంజీ రోడ్డులోని రామ్మోహన గ్రంథాలయంలో గ్రంథాలయ అధ్యక్షులు చింతలపూడి కోటేశ్వరరావు, సభ్యులు చిగురుపాటి నరేష్, దమ్మాల రామచంద్రరావు, శ్రీ కోట శ్రీకృష్ణ భగవాన్ పాల్గొన్నారు.

■ రాపిడో కంపెనీ ఆధ్వర్యంలో ఎంజీరోడ్డులోని ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద మొక్కలు పంపిణీ చేశారు. ట్రాఫిక్ పోలీసులు రాపిడో కెప్టెన్స్‌కు 150 కి పైగా ఫ్రీ హెల్మెట్స్ అందజేశారు.

■ ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో జరిగిన వేడుకల్లో గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ తిప్పరమల్లి జమలపూర్ణమ్మ, కార్యదర్శి రవికుమార్, గ్రంథాలయ అధికారి కె. రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

■ గాంధీనగర్ 36వ డివిజన్‌లో కార్పొరేటర్ బాలి గోవింద్ ఆధ్వర్యాన వేడుకలు నిర్వహించారు. సీతన్నపేట గేటు, జింఖానామైదానం, అలంకార్ సెంటర్ రైతు బజార్ వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు.

అజిత్‌సింగ్‌నగర్‌లో..

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): సింగ్‌నగర్, వాంబేకాలనీ, న్యూరాజరాజేశ్వరీపేట, నందమూరినగర్ పరిసర ప్రాంతాల్లోని పలు ప్రధాన కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పోలీస్‌స్టేషన్ల ఆవరణలో మువ్వన్నెల పతాకాలను ఎగురవేసి జెండా పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

■ సింగ్‌నగర్ ఎంబీ స్టేడియంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే మల్లాది విష్ణు, డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, సంఘ పెద్దలు డీవీ రామలింగరాజు, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

■ సింగ్‌నగర్ దాబాకొట్లు సెంటర్‌లోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా, ఏపీ ఫైబర్‌నెట్ కార్పొరేషన్ చైర్మన్ పూనూరు గౌతంరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్పొరేటర్ ఎండీ షాహీనా సుల్తానా, నేతలు నందెపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

■ ఆజాద్ ముస్లిం కమిటీ ఆధ్వర్యాన సింగ్‌నగర్‌లో గంగానమ్మగుడి సెంటర్‌లో జరిగిన వేడుకల్లో కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్‌మీరా, ఎండీ కాలేషా, షేక్ సాజిద్ అలీ, అబ్దుల్ అజ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

■ అజిత్‌సింగ్‌నగర్ పీఎస్ ఆవరణలో ఎస్సై సత్యనారాయణ జాతీయ జెండాను ఎగురవేశారు.


జెండాను ఎగురవేస్తున్న గౌతమ్‌రెడ్డి, ఎమ్మెల్సీ రుహుల్లా, వైఎస్సార్ సీపీ నాయకులు

■ స్థానిక 57, 59 డివిజన్లలోని న్యూరాజరాజేశ్వరిపేట, సింగ్‌నగర్ రైతుబజార్, పలు పాఠశాలల్లో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్లు ఇసరపు దేవి, ఎండీ షాహీనాసుల్తానా జెండాలను ఎగురవేశారు.

వీఎంసీ ప్రధాన కార్యాలయంలో..

పటమట(విజయవాడతూర్పు): స్వాతంత్య్ర దినోత్సవాన్ని విజయవాడ నగరపాలక సంస్థ ఘనంగా నిర్వహించింది. నెహ్రూ భవన్‌లోని వీఎంసీ ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్, డెప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీశైలజ, ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ బండి పుణ్యశీల, ఫ్లోర్ లీడర్లు వెంకట సత్యనారాయణ, బోయి సత్యబాబు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అలీమ్, ఆయా విభాగం అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ స్పోర్ట్స్: దుర్గగుడి ట్రస్ట్‌బోర్డ్ సభ్యురాలు బచ్చు మాధవీకృష్ణ ఆధ్వర్యాన జరిగిన వేడుకల్లో చిన్నారులు జాతీయ జెండాలు పట్టుకుని బీఆర్టీఎస్ రోడ్డులో స్కేటింగ్ విన్యాసాలు చేశారు. జిల్లా రోలర్‌స్కేటింగ్ అసోసియేషన్ అదనపు కార్యదర్శి బి.మురళీకృష్ణ, స్కేటింగ్ కోచ్‌లు సన్నీ, వరుణ్‌కృష్ణ పాల్గొన్నారు.

■ ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్‌లో సీపీ టి.కె.రాణా జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో డీసీపీలు మోకా సత్తిబాబు, వి.అజిత, ఉదయరాణి, రామకృష్ణ, ఏడీసీపీలు లక్ష్మీపతి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

■ బెజవాడ బార్ అసోసియేషన్(బీబీఏ) ఆధ్వర్యాన జిల్లా కోర్టుల ప్రాంగణంలో జరిగిన వేడుకల్లో మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి సత్యానంద్, మూడోవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి బి.సత్యవెంకటహిమబిందు పాల్గొన్నారు. అనంతరం ఇటీవల నిర్వహించిన స్పోర్ట్స్, కల్చరల్ ఈవెంట్స్‌లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బీబీఏ అధ్యక్షులు కె.బి.సుందర్, ఉపాధ్యక్షులు పి.శ్రీనివాస్, కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): స్థానిక 33వ డివిజన్ కార్పొరేటర్ శర్వాణిమూర్తి ఆధ్వర్యాన మంగళవారం సత్యనారాయణపురం శివాజీ కేఫ్ సెంటర్‌లో స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, డివిజన్ కోఆర్డినేటర్ దోనేపూడి శ్రీనివాసరావు, నాయకులు శనగవరపు శ్రీనివాస్, చాంద్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.


బీబీఏ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో వేడుకలు

రెపరెపలాడిన జాతీయ పతాకం

మధురానగర్(విజయవాడసెంట్రల్): స్థానిక ప్రభుత్వ ముద్రణాలయంలో జరిగిన వేడుకల్లో డీజీఎం ఎల్.మోహన్‌కుమార్, ఏపీ గవర్నమెంట్ ప్రెస్ ఎంప్లాయీస్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ నాగవరపు శరత్‌చంద్, ఎస్ సీతారామరాజు, ఏఎస్ఐ భానుప్రకాష్‌రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

■ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ డాక్టర్ వల్లూరు నీరజ జెండా వందనం చేశారు. రాయల్‌క్లబ్ అధ్యక్షులు బాస్కర్ కుమార్, రిటైర్డ్ ఎంఈఓ సాంబశివరావు, డాక్టర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

■ మాచవరం ఎస్‌ఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భాగ్యలక్ష్మి జెండా వందనం చేశారు.

■ సత్యనారాయణపురం వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కార్యాలయంలో ఏపీ ఫైబర్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు గౌతంరెడ్డి జెండా వందనం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యాదల శ్రీనివాసరావు, గుడ్డేటి అనిల్‌కుమార్, కె.రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

■ సత్యనారాయణపురం రవీంద్రభారతి పబ్లిక్ స్కూల్‌లో జోనల్ ఇన్‌చార్జి ఉంగరాల రమేష్ జెండా ఎగురవేశారు. జీఎం కలకంటి రాజేష్, ప్రిన్సిపాల్ ఎస్ హెప్సిబా పాల్గొన్నారు.

■ అయోధ్యనగర్ లోటస్‌ల్యాండ్‌మార్క్ ఏడీసీ కార్యాలయంలో సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ కట్టా సింహాచలం జెండా ఎగురవేశారు. ఏడీసీ సూపరింటెండింగ్ ఇంజినీర్ సత్యనారాయణ, ఈఈ బసవేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

■ 31వ డివిజన్ ముత్యాలంపాడు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు పాఠశాల, కార్పొరేటర్ కార్యాలయంలో కార్పొరేటర్ పెనుమత్స శిరీష జెండా వందనం చేశారు. వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.

■ 27వ డివిజన్ దుర్గాపురం ఎస్‌టీవీఆర్ పాఠశాల, దుర్గాపురం వాకర్స్‌క్లబ్, యోగాసెంటర్, గౌతమ్‌పబ్లిక్‌స్కూల్ తదితర ప్రాంతాలలో కార్పొరేటర్ కొండాయగుంట మల్లీశ్వరి జెండా వందనం చేశారు.

■ 30వ డివిజన్ రామకృష్ణాపురం, దేవీనగర్‌లో కార్పొరేటర్ జానారెడ్డి జెండా వందనం చేశారు.

■ 32వ డివిజన్ అయోధ్యనగర్‌లో వీఎంసీ కోఆప్షన్ సభ్యురాలు గుండే సుభాషిణి జెండా వందనం చేశారు. కార్యక్రమంలో గుండే సుందర్‌పాల్, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. శివాలయం సెంటర్ సమీపంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఒగ్గు గవాస్కర్ జెండా ఎగురవేశారు.


గౌరవ వందనం స్వీకరిస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్


గౌరవ వందనం చేస్తున్న సీపీ రాణా


హెల్మెట్‌లు అందజేస్తున్న ట్రాఫిక్ సిబ్బంది


జాతీయ జెండాకు వందనం చేస్తున్న నాగుల్‌మీరా, ముస్లింలు


విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

పాయకాపురం(విజయవాడరూరల్): పాయకాపురం సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో జాతీయ జెండాను ఎమ్మెల్యే విష్ణు ఎగరవేశారు. 64వ డివిజన్ కార్పొరేటర్ యరగొర్ల తిరుపతమ్మ డివిజన్ పరిధిలోని పలు పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. విలేజి కంద్రిక సొసైటీ వద్ద జరిగిన వేడుకల్లో సొసైటీ చైర్మన్ ఎం.రవీంద్రరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. 63వ డివిజన్ కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. 62వ డివిజన్ కార్పొరేటర్ అలంపూరు విజయలక్ష్మి వేడుకల్లో పాల్గొన్నారు. 61వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి రమాదేవి జాతీయ పతాకాలను ఎగురవేశారు. నున్న రూరల్ పీఎస్ వద్ద సీఐ కె.శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్పందన సేవాసమితి కార్యాలయం వద్ద వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రాంతీయ ఆయుర్వేద పరిశోధన సంస్థలో అసిస్టెంట్ డైరెక్టర్ ఇన్‌చార్జి డాక్టర్ బి.వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

విజయవాడ కల్చరల్: డాక్టర్ వెనిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయం, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యాన గాంధీనగర్ హనుమంతరాయ గ్రంథాలయంలో మంగళవారం స్వాతంత్య్ర దిన వేడుకలు, దేశ భక్తి గీతాలు, కళాకారుల సత్కార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వాసవ్య మహిళామండలి అధ్యక్షురాలు రష్మి, గ్రంథాలయ క్రియాశీలక సభ్యులు గ్రంథాలయ సత్యం, బెల్లపు బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

■ ఏపీ ప్రభుత్వం, భాషా సాంస్కృతికశాఖ, ఏపీ సృజనాత్మక సమితి ఆధ్వర్యాన దుర్గాపురంలోని ఘంటసాల సంగీత కళాశాలలో మంగళవారం ఆజాదీకా అమృత మహోత్సవ్, స్వాతంత్య్ర వేడుకలు, మనదేశం- మన మట్టి కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ విష్ణుభొట్ల కృష్ణవేణి ఆధ్వర్యంలో నిర్వహించారు. పారుపల్లి సుబ్బరాయఫల్గుణ్, అమృత కుమార్ పాల్గొన్నారు.

లబ్బీపేట(విజయవాడతూర్పు): గిరిపురంలో మూడు విగ్రహాల సెంటర్‌లో నిర్వహించిన వేడుకల్లో సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కుక్కల అనిత, వెంకట్రామిరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యసేవలు వినియోగించుకోండి



మధురానగర్(విజయవాడసెంట్రల్): ఉచిత వైద్యసేవలను వినియోగించుకోవాలని పిల్లల వైద్యనిపుణులు జె.భువనేశ్వర్ సూచించారు. అయోధ్యనగర్ లోటస్ ల్యాండ్ మార్క్‌లోని చేయూత మానసిక వికలాంగుల శిక్షణ సంస్థ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకుని ఉచిత వైద్య శిబిరం జరిగింది. ప్రత్యేక చిన్నారులకు వైద్యపరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేశారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్ కృష్ణకుమారి వివరించారు. తొలుత జెండా వందనం చేసి మిఠాయిలు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చేయూత మానసిక వికలాంగుల శిక్షణ సంస్థ సిబ్బంది, విజేత లేడీస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లోక కల్యాణార్థం రుద్ర చండీహోమం

మధురానగర్(విజయవాడసెంట్రల్): చుట్టుగుంట అల్లూరి సీతారామరాజు వంతెన సమీపంలోని శ్రీ కనక దుర్గ దేవాలయంలో శివతీర్థ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన మంగళవారం అంగిరేకుల గొల్లభామ నాగేశ్వరరావు సహకారంతో లోక కళ్యాణార్థం రుద్ర చండీ హోమం, లక్ష్మీనారాయణ హోమం జరిగింది. ఎమ్మెల్యే మల్లాది విష్ణు ముఖ్య పూజలు చేశారు.

శ్రీదత్తసాయి మందిరంలో..

అధిక శ్రావణం అమావాస్య సందర్భంగా పసుపుతోట శ్రీదత్తసాయి మందిరంలో విశేషంగా హోమాలు, ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమాలను మందిర వ్యవస్థాపకుడు తంగెళ్లమూడి వీర మోహనరావు పర్యవేక్షించారు.


కనకదుర్గ ఆలయంలో హోమం చేస్తున్న దృశ్యం

'అంగన్‌వాడీ' చిన్నారులకు వస్త్రాల పంపిణీ



మధురానగర్(విజయవాడ సెంట్రల్): భానునగర్ అంగన్‌వాడీ సెంటర్‌లో మంగళవారం డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యాన చిన్నారులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు వసంతకుమార్ జెండా వందనం చేసి పండ్లు మిఠాయిలు, వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి కె.రాము, కోశాధికారి జి.ఏడుకొండలు, అంగన్‌వాడీ టీచర్ తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాంబేకాలనీలో అన్నదానం

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): జనంలో మనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యాన స్థానిక 60వ డివిజన్ వాంబేకాలనీలో మంగళవారం అన్నదానం చేశారు. ఆ సంస్థ చైర్మన్, వైఎస్సార్ సీపీ నేత పాదిగింటి నాగరాజు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

దైవజనుల సదస్సు



అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): ది సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దైవసేవకుల సదస్సు వాంబేకాలనీలో మంగళవారం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే మల్లాది విష్ణు పాల్గొని ప్రసంగించారు. ఐపీసీ చర్చి పాస్టర్ రఫాయేలు వాక్యపరిచర్య అందించారు. సంస్థ చైర్మన్ పాదిగింటి నాగరాజు, రెవ.మంగలపూడి జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.